

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చిత్తూరు రూరల్ మండలం పెద్దసెట్టిపల్లి సచివాలయం దిగువపురు నుంచి బుధవారం చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ, శ్మశానంకు దారి లేదని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈసమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాబునాయుడు, చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు త్యాగరాజు, వైస్‌ఎంపీపీ రంజని, పెద్దసెట్టిపల్లి సర్పంచ్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

చెత్త సేకరణ పై పన్ను బాదుడు

- చెత్త సేకరణ పన్నుపై ప్రజల ఆగ్రహం
- చెల్లించినా చెత్తను తొలగించని వైనం
- అవస్థలు పడుతున్న నగరవాసులు



చెత్తను సేకరిస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చెత్తసేకరణ కోసం ప్రభుత్వం ఇంటింటా చెత్తసేకరణ పేరుతో వాణిజ్య సంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్, కళ్యాణ మండపాలు, సినిమా థియేటర్లు ఇలా ఒక్కొదానికి ధరలు నిర్ణయించి రూ.300ల నుంచి 2 వేల వరకు వసూలు చేస్తోంది. చెత్తసేకరణ వాహనాల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించారు. వాహనాల నిర్వహణ డీజిల్ వంటివి ఈ ఏజేన్సీ ద్వారా చేపడుతున్నారు. ప్రజల నుండీ సేకరించిన చెత్త పన్నుల నుండీ చెత్తసేకరణ వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బందితో పాటుగా వాహనాల నిర్వహణ, డీజిల్ ఖర్చులు పురపాలిక, నగర పాలిక సంస్థలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్నిప్రాంతాల్లో ముక్కుపిండి వసూలు చేస్తున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో చెత్తపన్ను చెల్లించేందుకు ప్రజలు సుముఖంగా లేకపోవడంతో చిత్తూరు నగరపాలిక పరిధిలో 50 నుంచి 60 శాతం మించి చెత్త సేకరణ పన్నులు వసులు కావడం లేదని నగర పాలక సిబ్బంది చెబుతున్నారు.

చిత్తూరు నగరపాలక పరిధిలో చెత్తసేకరణ కోసం 46 వాహనాలను ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ ఇంటింటా తిరిగి చెత్తను సేకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రెండు, మూడు రోజులకు కూడా చెత్తసేకరణ వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. నగరంలోని సంతపేట, రామ్‌నగర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, బాలాజీనగర్ వంటి ప్రాంతాల్లో మూడు, నాలుగు రోజులైనా చెత్తసేకరణ వాహనాలు రాకపోవడంతో సమీపంలోని ఖాళీ ప్రదేశాలతో పాటు ద్విచక్రవాహనాల్లో ప్లాస్టిక్ సంచుల్లో చెత్తను నింపుకొని చెత్తకుండీల కోసం వెతికి మరీ వేయాల్సి వస్తోందని ఈ ప్రాంతాల్లోని మహిళలు వాపోతున్నారు. చెత్త సేకరణ కోసం మధ్యతరగతి నివాసాల్లో నెలకు రూ.70ల నుంచి 100లు చెల్లిస్తున్నా రోజువారి చెత్తసేకరణ వాహనాలు రావడం లేదంటున్నారు. ఇదేపరస్థితి కొనసాగితే చెత్తపన్ను ఎందుకు చెల్లించాలని ప్రశ్నస్తున్నారు. నగర పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన అనేక సమస్యలు అలానే పెడింగ్‌లో ఉన్నాయన్నారు. దోమలు, డ్రైనేజీల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మరోవైపు సచివాలయ సిబ్బంది కొన్నిప్రాంతాల వారికి మినహాయింపు ఇస్తున్నారనే ఆరోపనలున్నాయి.

వసూలు కాని చెత్తపన్ను

ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఒక్కో వాహనానికి నెలకు రూ.63వేలు బిల్లు చెల్లించాలి. ఈలెక్కన నెలకు దాదాపు రూ.30లక్షలు చెల్లించాలి ఇంత పెద్ద మొత్తం చెల్లించడం చిత్తూరు నగర పాలక సంస్థకు ఇబ్బంది మారుతోంది. గృహాల నుంచి చెత్తరూపంలో వసూలు చేస్తున్న చెత్తపన్ను నుంచి చెల్లించాల్సి ఉంటుంది. పేదలు నివశించే చెత్తపన్ను పేరుతో గృహాల నుండీ రూ.50ల ఇతర ప్రాంతాల్లో రూ.100లు వాణిజ్య పరమైన వాటికి వ్యాపారాన్ని బట్టి రూ.300ల నుంచి రూ.2వేల వరకు వసూలు చేయాల్సి ఉంది. 50శాతం మించి చెత్తపన్ను వసూలు కాకపోవడంతో రోజువారీ చెత్తసేకరణ వాహనాలను రెండు, మూడు రోజులకో మారు తిప్పుతున్నారు. ఇలా ఉంటే నిబంధనల మేరకు చెత్తసేకరణ వాహనాల డ్రైవర్లు, తడి, పోడి చెత్తను వేరుచేసి వాహనాల్లో వేసే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు వీరికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడం లేదని పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. కనీసం వేతన స్లిప్పులు కూడా ఇవ్వడం లేదంటున్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : మంత్రి పెద్దిరెడ్డి


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- సోమల: నియోజకవర్గాన్ని మరింత అభివద్ది పథంలో నడిపేందుకు కషి చేస్తానని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం సదుం మండలంలో మూడోరోజు పల్లెబాట కార్యక్రమం నిర్వహిస్తూ మండలంలోని పాలమంద, 79.ఏ. చింతమాకులపల్లి, చింతలవారిపల్లి, ఊటుపల్లి మండలంలోని 38పల్లెలు పర్యటించారు. మండలంలో మూడు రోజుల్లో మొత్తం 112 పల్లెలు పర్యటించారు. వెళ్ళిన ప్రతి పల్లెలో ప్రజలతో కాసేపు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తూ పర్యటన కొనసాగించారు. మంత్రి పర్యటన నేపధ్యంలో ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. ఈసందర్భంగా మంత్రిపెద్దిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో రోడ్లు, సబ్ స్టేషన్లు సిద్దం చేశామని, ప్రతిగ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందించే ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివద్ది చేసే దిశగా అడుగులు వేస్తానని స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, పేదవారు వద్ధిలోకి రావాలన్నదే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వివరించారు. అయితే గతంలో లాగా జన్మభూమి కమిటీలు లాంటి మధ్యవర్తిత్వం ఈరోజు రాష్ట్రంలో లేదని, సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి, నేరుగా వారి అకౌంటుల్లోకి డబ్బులు జమచేసి పారదర్శకంగా పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న సిఎంకు అందరూ అండగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో మునుపటికంటే ఇంకా గొప్ప విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పల్లెబాట పర్యటనలో బాగంగా మండలంలోని చింతలవారిపల్లి పంచాయతీలోని బత్తలవారిపల్లిలో 17.67 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు. మహిళా డైరీ సహకారం అధ్వర్యంలో జగనన్న పాల వెల్లువ పథకానికి శ్రీకారం చుట్టారు. దాశిరెడ్డిగారిపల్లి లో ఆర్బికే, మిట్టపల్లిలో అంగన్వాడీ, ఊటుపల్లిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేమెంట్స్ టీడీఎస్ చేయాలి

ఇన్‌కమ్ ట్యాక్స్ అదనపు కమిషనర్ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌కమ్ ట్యాక్స్ అదనపు కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: శాలరీస్, నాన్ శాలరీస్ ఎప్పుడైతే పేమెంట్ చేస్తామో వెంటనే టీడీఎస్ చేయాలని ఇన్‌కమ్ ట్యాక్స్ అదనపు కమిషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశంలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్రతో కలిసి ప్రభుత్వ ఉద్యోగస్థులు ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్, ఇన్‌కమ్ ట్యాక్స్ డిడక్షన్‌లకు సంబంధించి వివిధ శాఖల డిడిఓలు, సీనియర్ సహాయకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలరీస్, నాన్ శాలరీస్ పేమెంట్ చేసిన ప్రతినెలా టిడిఎస్ ఫైలింగ్ చేయాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో చివరలో టీడీఎస్ చేయడం జరిగేదని, ఇప్పుడు అలా కాకుండా ఏ నెలకు సంబంధించింది ఆ నెలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిడక్షన్ చేయాలన్నారు. డీడీవోలు ప్రతినెల బిల్స్ ఆడిట్ చేయించుటకు ఆడిట్లుకు ఇవ్వడం జరుగుతుందని, ఆడిట్ అయిన తర్వాత వ్యత్యాసాలు తేడాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగుల జీతం నుంచి ఆదాయపన్ను రికవరీ అయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత డిడిఓలపై ఉందన్నారు. రాజశేఖర్, రామచంద్ర మాట్లాడుతూ రూ.35వేలు బేసిక్ పే కలిగిన ప్రతి ఉద్యోగి ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఇంకా ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ చేయని వారు తప్పకుండా జనవరి, ఫిబ్రవరి 2023 మాసంలోగా ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ చేయాలన్నారు. హైర్ వాహనాలు, హౌస్ రెంట్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి టీడీఎస్ చేయాలన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ సంబంధించి ఎలాంటి సమస్యలున్నా జిల్లా ఖజానా అధికారి దష్టికి తీసుకురావాలన్నారు. దీనిపై ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులతో మాట్లాడించి సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, జిల్లా ఖజానా శాఖ అధికారులు ఏటీవోలు, ఎస్టీవోలు, వివిధ శాఖల డిడివోలు, ఏవోలు సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

ఇకపై అన్ని దస్త్రాలు ఈ- ఆఫీసులోనే...

నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో ఇకపై అన్ని విభాగాల్లోనూ ఈ -ఆఫీస్ విధానం అమలు చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరపాలక కార్యాలయంలో ఈ-ఆఫీస్, ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం, స్పందన విడతల పరిష్కారంపై విభాగాధిపతులు, సెక్షన్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరపాలక పరిధిలోని రెవెన్యూ, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, ప్లానింగ్ అకౌంట్స్, ప్రధాన కార్యాలయం విభాగాల్లోని అధికారులు, ఉద్యోగులు ఈ -ఆఫీస్ ఖాతాను కలిగి ఉండాలన్నారు. ఇప్పటికే ఖాతా ఉన్నవారు ఖాతాను ఆక్టివేట్ చేసుకోవాలని, డిజిటల్ సంతకాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఇకపై కార్యాలయంలో అన్ని రకాల దస్త్రాలు ఈ -ఆఫీస్ విధానంలోనే నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నూతన ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు కోసం అందరూ రిజిస్టర్ అవ్వాలని, యాప్‌లోని అటెండెన్స్ వెయ్యాలన్నారు. స్పందన ఆన్లైన్, ఆఫ్లైన్లో వచ్చే దరఖాస్తులను నిర్దేశించిన ఫార్మేట్లో పూర్తిచేయాలని ఆదేశించారు. స్పందన దరఖాస్తులు ఏ విభాగంలోనూ పెండింగ్ ఉండరాదని, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, ఎసీపీ రామకష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.


ఈ ఆఫీస్ విధానంపై సెక్షన్ అధికార్లతో మాట్లాడుతున్న నగర కమిషనర్

రూ.10,367.57 కోట్లతో నాబార్డు రుణప్రణాళిక

డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన కల్పించండి : కలెక్టర్


నా బార్డు రుణప్రణాళికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా నాబార్డు రుణప్రణాళిక రూ.10,367.57కోట్లతో రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో నాబార్డు రూపొందించిన రుణప్రణాళికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రణాళిక జిల్లా సమగ్రాభివద్దికి తోడ్పాటును అందించాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో పిన్, పాస్‌వర్డ్, సీవీవీల గోప్యత పాటించాలన్నారు. బ్యాంకింగ్ యాప్‌లు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంక్, డిజిటల్ సేవలపై అన్నీ బ్యాంకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ సునీల్, ఎఎస్ఎన్ ప్రసాద్, ఛైర్మన్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ కిశోర్‌రెడ్డి, రీజనల్ మేనేజర్ ఎస్‌బిఐ, రాజేష్ డిజెడ్ఎం ఇండియన్ బ్యాంక్, లిల్లీ క్యాథరీన్ జీఎం, డిసిసిబి, నాగరాజు కెనరా బ్యాంక్, శ్రీనివాసరావు ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్ మేనేజర్, శ్రీనివాసన్, ఇండియన్ బ్యాంక్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

రుణప్రణాళిక ఇలా ...

పంటల ఉత్పత్తి మార్కెటింగ్ నిర్వహణ: రూ.5,28,530.25, వ్యవసాయ మరియు అనుబంధముల శాఖ రూ. 12,2849.52, వ్యవసాయరంగ మౌలిక వసతులు రూ.9,607.93, అనుబంధ రంగాల కార్యకలాపాలు రూ.20,104.80, క్రెడిట్ పొటన్షియల్ ఫోర్ అగ్రికల్చర్ (ఏంబింసి) రూ.6,81,092.50, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటైర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) రూ.1,69,265.64, ఎక్స్పోర్ట్ క్రెడిట్ రూ.2,40.00, విద్య రూ.6,850.00,హౌసింగ్: రూ.43,560.00, సోషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వోల్వింగ్ బ్యాంక్ క్రెడిట్ రూ.3,240.00, రెనివబెల్ ఎనర్జి రూ.1,431.36, ఇన్ఫార్మల్ క్రెడిట్ డెలివరీసిస్టమ్ రూ.1,31,078.00 మొత్తం రూ.10,36,757.50లు

ఆరో విడతలో 13,763 మందికి లబ్ధి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్, మేయర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్తకళలు, సాంప్రదాయ చేతి వత్తుల వారికి అండగా ఉంటూ వారి ఉపాధికి ఊతమిస్తూ వారు స్వావలంభన సాధించేలా ఒక్కొకరికీ ఏటా రూ.10వేలు చొప్పున వడ్డీ లేని రుణం అందజేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 6వ విడత జగనన్న తోడు పథకాన్ని తాడేపల్లె నుండి వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి వర్చువల్ విధానంలో జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ యం.హరినారాయణన్, నగర మేయర్ అముద, జెడ్పి వైస్ ఛైర్‌పర్సన్ రమ్య, స్త్రీశిశు సంక్షేమశాఖ కర్నూల్ రీజియన్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, డిఆర్‌డీఏ పిడి తులసి, జెడ్పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు తోడుగా నిలిచేందుకు జగనన్న తోడు పథకం ద్వారా అర్హులకు సంవత్సరానికి రూ.10వేలు చొప్పున వడ్డీలేని రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నదని, పూర్తి వడ్డీభారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. 6వవిడత జగనన్న తోడు పథకం ద్వారా 13,763 మందికి రూ.13.76కోట్లు లబ్ధిపొందగా, 31,649మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.4,80,447లు వడ్డీ జమచేయడం జరిగిందని తెలిపారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : జెసి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఇళ్ల పట్టాలు పొందిన ప్రతిఒక్కరూ గహనిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్‌కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డీఎంపురం, పాదిరికుప్పం గ్రామాలకు పక్కాగహాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించి స్థలాలను జేసీ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇల్లు లేని వారందరికీ ఇంటి పట్టాలతో పాటు గహ నిర్మాణాలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. డీఎం గ్రామంలో 39మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి కేటాయించి ఇళ్లస్థలాల్లో రోడ్డు, తాగునీటి పైప్ లైన్లు వేయడం కూడా జరిగిందన్నారు. అనంతరం కాలనీ నిర్మాణాలపై లబ్ధిదారులను అడిగారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కాలనీ ఊరు చివర ఉందని, కొంత వరకు మిట్టపల్లాలు ఉండడం వల్ల ఇళ్ల నిర్మాణం చేయడం సాధ్యం కాదని, తమకు మరో ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం జేసి మాట్లాడుతూ ప్రభుత్వం, మంజురు చేసిన స్థలం మార్పు కోసం గ్రామసభ నిర్వహించి గ్రామస్తులు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలని తద్వారా ప్రభుత్వ అనుమతితో ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు వారికి కావాల్సిన ప్రాంతంలో స్థలాన్ని జేసికి చూపించడంతో లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకోవాలని ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పాదిరికుప్పం గ్రామంలో లబ్ధిదారులకు కేటాయించి స్థలాలను రెండుచోట్ల పరిశీలించారు. గ్రామంలో లబ్ధిదారులు 40మంది ఉన్నారని వారు తమ గ్రామసమీపంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నట్లు జేసీ చెప్పారు. అయితే చిత్తూరు -పుత్తూరు. జాతీయ రహదారి పక్కన కూడా ఇళ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని స్థానిక అధికారులు జేసీ దష్టికి తీసుకెళ్లారు. అయితే లబ్దిదారులను సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.


కాలనీ మొత్తాన్ని గృహప్రవేశానికి సిద్ధం చేయాలి : జెసి

నగరి: మండలంలోని నాగరాజకుప్పం లేఅవుట్‌ను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం సాయంత్రం జెసి నగరి అర్బన్ ప్రజల కోసం నిర్మిస్తున్న నాగరజుకుప్పం లే అవుట్‌ను పరిశీలించారు. భవన నిర్మాణాల వేగం పెంచాలని, ఉగాది నాటికి ఈ లేఅవుట్ సిద్ధం చేయాలన్నారు. నిర్మాణాలకు యజమానులకు కావాల్సిన వస్తువులలో నాణ్యతను పాటిస్తూ సరఫరా చేయాలన్నారు. మొత్తం 1200గహాలు మంజూరు చేశారని ప్రస్తుతం వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్‌డిఓ సుజన, మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

డిఎంపురం వద్ద ఇళ్లస్థలాల వివరాలను తెలుసుకుంటున్న జెసి


రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడికి సంబంధించి

కేంద్ర హోంమంత్రి ఆరా


అమిత్‌షాకు ఫిర్యాదు చేస్తున్న రామచంద్ర

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాష్ట్ర బీసీ సంఘం నేత బి.రామచంద్ర యాదవ్ ఇంటిపై జరిగిన దాడికి సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరా తీశారు. ఈ విషయంపై బుధవారం వారు మీడియాకు ఓప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్‌షా ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలోని ఆయన స్వగహంలో రామచంద్ర యాదవ్‌ను కలిసి ఏకాంతంగా చర్చించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఇల్లు, ఆస్తుల ధ్వంసంపై తనవద్ద సమాచారం ఉందని అమిత్‌షా పేర్కొన్నారు. ఈసందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రైతుసమస్యలపై రైతుభేరి బహిరంగసభ నిర్వహించాలని ఏర్పాట్లు చేసుకోగా మంత్రి పెద్దిరెడ్డి పోలీసులు ద్వారా అడ్డుకున్నట్లు వివరించారు. 2022 డిసెంబర్ 4వ తేదీ రైతుభేరి సభకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా, అదేరోజు రాత్రి 300మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా తనను ఎదుర్కోలేక రాళ్లు, కర్రలు, రాడ్లుతో ఇంటిని ధ్వంసంచేసి 6 కార్లు, ఆస్తులు నష్టం చేశారన్నారు. అంతేకాకుండా తన కుటుంబాన్ని హతమార్చేందుకు హత్యాయత్నానికి పాల్పడినట్లు వివరించారు. పుంగనూరుతోపాటు రాష్ట్రంలో అరాచకపాలన, దౌర్జన్యాలు, దాడులు, అక్రమాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతోందని మంత్రికి వివరించారు. వైసీపీ పాలనలో అరాచకాలతో ప్రజలు విసిగిపోయి తీవ్రఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇంటిపై దాడి విషయంలో విచారణకు ఆదేశించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని అమిత్‌షా హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలు, పోలీస్ వ్యవహార శైలిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.

పకడ్బందీగా డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో డ్రైనేజీ వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ డాక్టర్ జె.అరుణ 42వ వార్డులో విస్తతంగా పర్యటించారు. వార్డు పరిధిలో వన్నియర్ బ్లాక్, బుచ్చిశెట్టి వీధి, డిఐ రోడ్డు గుర్రప్ప నాయుడు వీధుల్లో మురుగునీటి కాలువలు, కల్వర్టులను కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించచడం, కల్వర్టు మరమ్మతులు, ఇతర పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. మురుగు కాలువలో నీటిప్రవాహం స్తంభించకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని వార్డుల్లో పైప్లైన్ ద్వారా సరఫరా చేసే నీటికి క్లోరినేషన్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అమినిటి కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం వార్డులో పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. తడి, పొడి చెత్తసేకరణ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారంపై కార్పొరేటర్ శశికుమార్‌తో చర్చించారు. రోజువారి విధుల నిర్వహణపై వార్డు కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, డీఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి
www.prajasakti.com

అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దు : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు గృహనిర్మాణ పనులను చేయించి ఇంటి యజమానులు అయ్యేంతవరకు పర్యవేక్షణ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. ఇరువారం వద్ద గల కొండ కింద భాగంలో 11 మంది గృహనిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో జాయింట్ కలెక్టర్ ఆ స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ఒక వైపు చిత్తూరు - బెంగుళూరు రహదారి, మరోవైపు ప్రమాద భరితంగా కొండ కింద గృహ నిర్మాణాలు మంచిది కాదన్నారు. చిత్తూరు పట్టణంలో ఇళ్లు లేని వారికి 10 వేల మందికి పట్టాలు ఇవ్వడంతో పాటు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఎక్కడ పడితే అక్కడ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టడం చట్ట వ్యతిరేకచర్య అన్నారు. గృహాలు లేనివారికి వెంటనే పట్టాలు ఇవ్వడంతో పాటు గృహనిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణంలో పలు ప్రాంతాలలో కాలనీల నిర్మాణాలు జరుగుతున్నాయని వారికి అనుకూలమున్న ప్రాంతాల్లో ఆ కాలనీల్లో ఖాళీ స్థలం వుంటే పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రేణుక, తహశీల్దార్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సాధారణ సేవలతో పాటు సామాజిక సేవ అవసరం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సాధారణంగా చేసే సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. జెసి బుధవారం సాయంత్రం నగరి పట్టణంలోని కశింమిట్టలో గల వార్డు సచివాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. సాధారణ సమస్యలతో పాటు సామాజిక సమస్యలను గుర్తించాలని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆర్‌డిఒ సజన, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ డీఈ సంకరప్ప, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్డీవోను సన్మానించిన ఎంపీపీ



ప్రజాశక్తి- పెద్దపంజాణి: పలమనేరు ఆర్డీవో శివయ్యను బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డప్ప బుధవారం మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శివయ్య మాట్లాడుతూ రైతుల సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఇప్పటికే రైతుల సమస్యల పరిష్కారానికి రీసర్వే కార్యక్రమం ప్రారంభమైందని, త్వరలోనే అన్ని పంచాయతీల్లోనూ రీసర్వే పనులు ప్రారంభమవుతాయని తద్వారా రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామాల్లో రీసర్వే కోసం అధికారులు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు. మండలంలో రెవెన్యూ సంబంధ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రెడ్డెప్ప ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు, మండల కోఆప్షన్ మెంబర్ రహమతుల్లా, సర్పంచులు రమేష్ బాబు, భాస్కర్ పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి



ప్రజాశక్తి -పాలసముద్రం: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో ఎస్.విద్యావతి తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపీవో బాల సమీక్షంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య తగ్గిపోయిందని, ప్రతి పంచాయతీలోనూ ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. పనులు నాణ్యతగా చేయాల్సిన బాధ్యత టెక్నికల్ అసిస్టెంట్లపై ఉందని తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్క కుటుంబానికి పనులు కల్పించే బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఉందని సూచించారు. వారానికి ఒకరోజు ప్రతి పంచాయతీలో ఉపాధి కూలీలకు సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కారం చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈసీ అనూష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- యాదమరి: ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని దాసరపల్లి సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం కింద ప్రజలకు చికిత్సలు అందించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజలందరూ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు. యాదమరి కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా రెండవ బుధవారం మీ గ్రామానికి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కింద వైద్యబందం వచ్చి వైద్యచికిత్సలు అందిస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమంలో మేల్‌హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి సుస్మిత, ఏఎన్‌ఎం ప్రియ కుమారి, ఆశా కార్యకర్తలు రమాదేవి, రమీల, 104 సిబ్బంది శిరీష ఉన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరిస్తాం : సర్పంచ్



ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని బంధార్లపల్లి పంచాయతీలోని గ్రామాల్లో దళితుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటున్నామని సర్పంచ్ రాజగోపాల్ తెలిపారు. బుధవారం గెర్నిపల్లీ గ్రామంలో దళిత వాడ కాలనీలో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళితులకు స్మశాన వాటికను ఏర్పాటు చేయడం, డ్రైనేజీ కాలువలు నిర్మాణం, చేతివత్తుల వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక వనరుల అందిస్తామన్నారు. నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. పలువురు సమస్యల పైన వినతి పత్రాలు అందజేశారు. సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా చట్టాలపై అవగాహన కల్పించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, సెక్రెటరీ ఉదయ్ కుమార్, సిబ్బంది శంకర్, మీన, సునీత, హర్షిత, జయంతి, బాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు దారి మూసివేతపై వినతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో 1992లో నిర్మించిన మసీదులో తుంబకుప్పం మరియు నల్లంగాడు గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు నమాజులు చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో మసీదు సమీపంలోని రైతులు మసీదుకు వెళ్లే దారిస్థలాన్ని ఆక్రమిస్తూ మంగళవారం దారికి అడ్డంగా కంచె వేశారు. ఈ విషయమై సదరు గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు ఎంపీపీ అమరావతి, ఎమ్మార్వో బెన్నురాజ్, సిఐ నరసింహారెడ్డిలకు వినతిపత్రాన్ని అందించారు. స్పందించిన అధికారులు సదరు రైతులతో మాట్లాడి మసీదు దారిని తాత్కాలికంగా పునరుద్ధరించారు. భూ రికార్డుల పరిశీలించి సర్వే చేపట్టి దారి సమస్యను పరిష్కరించనున్నట్టు తెలిపారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి మండల కో ఆప్షన్ ఫైరజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ అరుణామల్ రెడ్డి, పాలాక్షిరెడ్డి, తుంబకుప్పం మసీద్ ముత్తువల్లి ఎస్.మస్తాన్, మసీద్ హజరత్‌మీరా, హసన్‌సాబ్, సులేమాన్ సాబ్, చాన్ బాష, అలీ, రహమతుల్లా, ఇర్ఫాన్, నూర్‌బాషా, అహ్మద్ బాషా, గౌస్ భాయ్, మాలిక్, నజీర్, రిజ్వాన్, కాలేశా బషీర్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగం పుంజుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న హౌసింగ్ లేఅవుట్లలో గృహనిర్మాణాలు వేగం పుంజుకోవాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ చిత్తూరు మున్సిపల్ కమిషనర్, గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిమ్మసముద్రం, అనుప్పల్లి, బండ్లపల్లి, తేనెబండ హౌసింగ్ లేఅవుట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవాడికి సొంత ఇంటికలను సాకారం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహనిర్మాణాలు చేపట్టిందని అన్నారు. ఇండ్ల నిర్మాణాలలో ప్రతివారం ఖచ్చితంగా దశలవారీ స్టేజ్‌కన్వర్షన్ జరగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి కేటాయించిన లక్ష్యంను పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి అవసరమైన వారందరికీ ఎస్‌హెచ్‌జిల ద్వారా రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని గృహనిర్మాణాల వేగవంతం చేసేలా డిఆర్డిఏ ఏపిఎం, ఆర్పీలు సమన్వయంగా కషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయడానికి గృహనిర్మాణ శాఖ ఏఈ, డీఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు లబ్ధిదారులకు నిర్మాణాలు వేగవంతం చేసేలా కషి చేయాలన్నారు. పర్యటనలో మున్సిపల్ కమిషనర్ అరుణ, ఇతర సంబంధిత అధికారులు ఉన్నారు.



జగనన్న కాలనీ నిర్మాణాలపై సూచనలు చేస్తున్న కలెక్టర్

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి- సోమల: మకర సంక్రాంతి పర్వదిన వేడుకలు మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ముందస్తుగానే ప్రారంభమయ్యాయి. పొదలకుంటపల్లి పంచాయతీ తుగడం వారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో, నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, సోమల ఎంపీపీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీలలో పాల్గొని రంగురంగుల రంగవల్లులను అందంగా వేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. చివరిగా భోగి మంటలను వేసి విద్యార్థులు ఉపాధ్యాయుల బందాలు భోగి మంటల చుట్టూ తిరిగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

లక్ష్మీనరసింహా విద్యాసంస్థలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

కార్వేటినగరం: లక్ష్మీనరసింహా విద్యాసంస్థలో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ఈ క్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులు భోగిమంటలు, గొబ్బిళ్లు, కోలాటాలతో కళాశాల ఆవరణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. కళాశాల డైరెక్టర్లు ధనంజయరెడ్డి, వెంకటేష్, పురుషోత్తం, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మండల శివార్లలోని గ్రీన్‌వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్యవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు వివిధ రకాల తెలుగు సాంప్రదాయ వస్త్రాలు ధరించుకొని భోగి మంటలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు సంక్రాంతి ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు.

విజయ వాణి పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి వేడుక

ఎస్ఆర్‌పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట విజయవాణి హైస్కూల్‌లోని విద్యార్థులు ఉపాధ్యాయులు ముందస్తు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటాద్రి నాయుడు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విప్రో సంతూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సోమల: అన్నమయ్య జిల్లా మండల కేంద్రమైన రామసముద్రంలో విప్రో సంతూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను వాసవి వనిత క్లబ్ సహకారంతో బుధవారం నిర్వహించారు. ఈముగ్గుల పోటీలను స్థానిక జనార్ధన స్వామి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేయగా దాదాపు 35 మంది మహిళలు విద్యార్థులు పోటీలలో పాల్గొనగా గెలుపొందిన వారికి విప్రో సంతూర్ డీలర్ రఘునాథయ్య, సంతూర్ సిబ్బంది నరసింహులు, మంజునాథ్ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షులు అనంత, క్లబ్ అధ్యక్షులు పూర్ణిమ, రీజనల్ చైర్మన్ విమల పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఎన్నిక



సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కార్యవర్గం మరియు సభ్యులు

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అసోషియేషన్ యాదమరి యూనిట్ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. మండలం గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎన్నికలను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈఎన్నికలో మండల అధ్యక్షులుగా కాశిరాళ్ల ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా యాదమరి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సి.ప్రశాంత్ కుమార్, ట్రెజరర్‌గా 14 కండ్రిగ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.రాజరాజన్ ఎన్నికయ్యారు. వీరికి యాదమరి పంచాయతీ రాజ్ ఏఇఇ జయచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇఇ నవీన్ ఇతర ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అభినందనలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి

వ్యవసాయాధికారి పద్మజ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని వ్యవసాయ అధికారి పద్మజ అన్నారు. బుధవారం మండలంలోని దండువారిపల్లి గ్రామంలో రైతు జగదీశ్వర్‌రెడ్డి చేపడుతున్న ప్రకతి వ్యవసాయ పద్ధతి పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి పద్మజా మాట్లాడుతూ మిరప పంటకు ఒకఎకరా దుక్కిలో ఘన జీవామతం 400 కిలోలు, వేపపిండి 5కిలోలు మిశ్రమం చేసి దూకి చేయాలన్నారు. బీజామతంతో నారు శుద్ధి చేసి నాటడం వలన పంట నాణ్యత ఏర్పడుతుందని, నాటిన 15 రోజుల కొకసారి ద్రవజీవామతం, నీమాస్త్రం పిచికారి చేసుకుంటే మొక్కలు ఆరోగ్యంగా దఢంగా పెరుగుతాయని తెలిపారు. అంతేకాకుండా చీడపీడల తాకిడి నుంచి రక్షణ ఏర్పడుతుందన్నారు. వీటితో పాటు పసుపు, నీలం రంగు జిగురు అట్టలు పొలంలో వుంచడం ద్వారా రసం పీల్చే పురుగుల నుండి ఎదురయ్యే ముడత సమస్య నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో వీఏఏ శిరీష, జంబువారిపల్లె ఆర్‌బికె సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, చంద్రకళ, యువవాణి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

క్రైం న్యూస్

బ్యానర్ల చింపివేత కేసులో

8 మంది నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రొంపిచెర్లలో బ్యానర్ల చింపివేత కేసులో 8మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈనెల 7వ తేదీ రాత్రి రొంపిచర్లలో టిడిపి, వైయస్సార్సీపి వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణలో పలువురు వైయస్సార్సీపి కార్యకర్తలు గాయపడ్డారు. ఈ కేసులో 8మంది నిందితులను అరెస్టు చేసి పీలేరు కోర్టులో 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

నాలుగు గ్రానైట్ లారీలు సీజ్

రూ 1.55లక్షలు జరిమానా

ప్రజాశక్తి- యాదమరి: అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న నాలుగు లారీలను సీజ్ చేసినట్లు మైన్స్ డిడి ప్రసాద్ తెలిపారు. ఈమేరకు బుధవారం వేకువజామున మండలంలోని చిత్తూరు - గుడియాతం రహదారిలో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న నాలుగు లారీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న నాలుగు లారీలకు రూ.1.56లక్షలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రానైట్‌ను అనుమతులు లేకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు



ప్రజాశక్తి- వెదురుకుప్పం: తన వివాహేతర సంబంధంకు అడ్డు ఉందన్న ఉద్దేశ్యంతో భార్యను కడతేర్చిన భర్తను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని వెదురుకుప్పం ఎస్సై గోపి బుధవారం విలేకర్లకు తెలిపారు. మండలంలోని పచ్చికాపురం పంచాయతీ నకరాంపల్లికు చెందిన శేఖర్ ఈనెల 8వ తేదీ రాత్రి 11గంటల సమయంలో పథకం ప్రకారం అతని భార్య ఇంట్లో ఉండగా గొంతుకు చీరను బిగించి చంపేశాడు. ఆ తరువాత తనే ఆత్మహత్యకు పాల్పడినట్లు నమ్మించాడు. కానీ అతను ప్లాను అడ్డం తిరిగింది. మతురాలు తండ్రి చలపతి వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అసలు విషయం వెలుగులోనికి వచ్చింది. ఈకేసు దర్యాప్తులో భాగంగా బుధవారం కార్వేటినగరం మండలం చింతమండి దగ్గర శేఖర్ ఉండగా కార్వేటినగరం సిఐ చంద్రశేఖర్, వెదురుకుప్పం ఎస్సై గోపి తమ సిబ్బందితో అదుపులోనికి తీసుకున్నారు. శేఖర్ నుంచి నేరవాంగ్మూలం తీసుకొని అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ తరలించినట్లు ఎస్సై చెప్పారు.

రూట కేలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) 2023 కేలెండర్‌ను రూట జిల్లా అధ్యక్షుడు మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిని రుక్మనమ్మ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉర్దూ పాఠశాలల బలోపేతానికి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో 14కండిగ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు, రూట మండల అధ్యక్షుడు మొహమ్మద్ గఫూర్, ఎస్‌టియు నాయకులు వాసు, ఏపీటీఎఫ్ నాయకులు జగదీష్, మధు, అబ్దుల్ రజాక్, యుటిఎఫ్ నాయకులు సురేష్, మెడా సురేష్, అబ్దుస్ సమద్ పాల్గొన్నారు.

'సమాచార హక్కు చట్టం' కేలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమాచార హక్కు చట్టం 2023 క్యాలెండర్‌ను బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆర్‌టిఐ యాక్ట్ కమిటి రాష్ట్ర స్థాయి అధ్యక్షులు వినోద్‌కుమార్, జాతీయ గౌరవ సలహాదారు తిలక్, రాయలసీమ జోన్ అధ్యక్షులు సుధాకర్‌వర్మ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి- పాలసముద్రం: మండల పరిధిలోని ఓటరు కార్డు ఉన్న ప్రతిఒక్కరికి ఆధార్ కార్డు అనుసంధానం చేయడం వేగవంతం చేయాలని ఎన్నిక డిప్యూటీ తహశీల్దార్ విజయకుమార్ తెలిపారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బాబు సమీక్షంలో బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బిఎల్‌ఓలతో విజయకుమార్ మాట్లాడుతూ ఓటరు కార్డుకి ఆధార్ అనుసంధానం చేయడానికి ఓటర్లదారుల నుంచి ఫామ్ 6బి ద్వారా అనుమతి అవసరమన్నారు. వాటిని గరుడ యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. అలాగే మతి చెందిన వారి ఓటరుకార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని వారి కుటుంబసభ్యుల అనుమతితోనే తొలగించాలని తెలిపారు. త్వరలో ఈ ప్రక్రియ చేయాల్సిన బాధ్యత బిఎల్‌ఓ, రెవెన్యూ సిబ్బందిలపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

మదర్ థెరిసా కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు

గంగవరం: ఓ మారుమూల ప్రాంతంలో గ్రామీణ స్థాయిలో నెలకొన్న ఉన్న కళాశాల జాతీయస్థాయి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎన్ఏఏసి బందం కమిటీ అధ్యక్షులు డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. మండలంలోని మదర్ థెరిసా కళాశాలలో మౌలిక వసతులు, విద్యసోషల్ సర్వీసెస్, అన్నిరకాల వసతులు విద్యాఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కళాశాల పర్యటన కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ బుధవారం కళాశాలలో పర్యటించి పూర్తి సమగ్ర సమాచారం తెలుసుకుని జాతీయ గుర్తింపు పొందడంలో పాలపంచుకున్న ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల కషి పట్టుదలతోని ఇది సాధ్యమైతుందని అన్నారు. రెస్పాండెంట్ రవీంద్రబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాగే పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పులిచెర్ల: క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని ఏఎంసీ ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్, స్థానిక సర్పంచ్ మధు తెలిపారు. మండలంలోని మంగళంపేటలో బుధవారం యూత్ ఆఫ్ మంగళంపేట ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ప్రారంభమయ్యాయి. టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి రూ.20116, రెండవ బహుమతి రూ.10116లు ఇవ్వడం జరుగుతుందని, క్రీడాకారులు విజయమే లక్ష్యంగా క్రీడల్లో పాల్గొనాలని నిర్వహకులు తెలిపారు.

రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: రైతులందరూ పండించిన పంటలకు పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్‌బాబు తెలిపారు. బుధవారం కోగిలేరు గ్రామపంచాయతీ బసవరాజు కండ్రిగలో పంటనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటలను తప్పకుండా రైతు భరోసా కేంద్రంలోని సెరికల్చర్ అసిస్టెంట్ నరేష్ వద్ద పంట నమోదు కార్యక్రమాన్ని చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి ఏవేని రాయితీలు రావాలన్నా లేక పంటలు నష్టపోతే రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందాలన్నా ఖచ్చితంగా పంట నమోదు చేసి ఉండాలన్నారు. కనుక రైతులందరూ తప్పకుండా సాగుచేసిన పంటలకు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రం నుండి పంట నమోదు చేయడానికి వచ్చిన అధికారులకు రైతులు సహకరించాలని సూచించారు. ఈఅవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాలంటీర్లు వాణి, సురేంద్ర, అనిత, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుజాత అన్నారు. బుధవారం మండలంలోని ఎగువ రాగిమనపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగ్యోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా వెళ్లిన సుజాత విద్యార్థులకు క్రీడాసామాగ్రిని వితరణగా అందజేశారు. సుజాత మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించామని విద్యార్థిని విద్యార్థులపై ఆసక్తితో క్రీడా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతివిద్యార్థి క్రీడల్లో రాణించాలని సంకల్పమేతో క్రీడా సామాగ్రిని అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గురుప్రసాద్, ఉపాధ్యాయులు సురేష్, మురగయ్య, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండలంలోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీలో స్వతంత్ర సమరయోధుడు లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి కార్యక్రమం తగవారిపల్లి ఎంపీటీసీ హేమచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ హేమచంద్ర మాట్లాడుతూ నెహ్రూ తర్వాత దేశానికి రెండవ ప్రధానిగా విధులు చేపట్టారని, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో దేశాన్ని ఐక్యం చేయడానికి ఎంత దోహదపడ్డారని కొనియాడారు. మహేంద్ర, రఘుపతి రాజు, షాకీర్ బాషా, జగదీష్, నాగభూషణం, ఖాదర్ బాషా, పూర్ణయ్య, శేఖర్ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల సంబరాలు

ప్రజాశక్తి- రామకుప్పం: దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 సంవత్సరాలు పూర్తి కావడంతో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం కార్యాలయంలో కేక్ కట్‌చేసి పంచుకున్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మనోధైర్యంతో ముందుకెళ్లి వైసిపి చేస్తున్నా అరాచకాలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకొస్తామన్నారు. మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, నేతలు విశ్వనాథ్, గంట్లప్ప గౌడు, సుబ్రి, చంద్రశేఖర్, వేలు, రఫీ, వెంకటరమణ, మురళి, విజయ్ కుమార్‌రెడ్డి, మంజునాథ్, ఆదిల్, అమర్, సతీష్, అవినాష్, శంకరప్ప, మంజునాథ్, రెడ్డిప్రసాద్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక రవాణాలో జరిగిన

అవినీతిపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ ఆఫీసులో 2022వ సంవత్సరం 6,7,8 నెలల్లో ఇసుక టోకెన్లు ఇచ్చి వసూలు చేసిన డబ్బులు ఎక్కడ ఉందని, మున్సిపల్ కార్యాలయంలో అక్రమంగా వచ్చిన డబ్బులను మున్సిపల్ కమిషనర్ అకౌంట్లో జమ చేయాలని సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, పట్టణ కార్యదర్శి వేలన్, బాష డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో దీనిపైన సమగ్ర విచారణ జరపాలని, అవసరమైతే జిల్లాస్థాయి అధికారుల దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మార్వో సంతకంతో ఇచ్చిన టోకెన్లను మేము ఎక్కడ జారీ చేయలేదని, తమ కార్యాలయంలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని, అలా జరిగి ఉంటే వారిపై విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.